క్లుప్తంగా

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

ఇచ్చోడ: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర, బాలికల పాఠశాల్లో ఆదివారం గిరిజన గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ రాజేంద్రప్రసాద్, లక్ష్మికాంత్‌రావులు తెలిపారు. రెండు పాఠశాలల్లో 600 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు.

తైబజార్ వేలం



వేలం నిర్వహిస్తున్న సర్పంచ్

నార్నూర్: గాదిగూడ మండలంలోని లోకారి(కె) గ్రామ పంచాయతీ పరిధిలోని తైబజార్ వేలంను శనివారం సర్పంచ్ మెస్రం దేవురావు సమక్షంలో పంచాయతీ కార్యదర్శి మెస్రం విజయ్ నిర్వహించారు. మొత్తం 10 మంది పాల్గొన్నారు. లోకారి గ్రామానికి చెందిన సీడాం అంబురావు రూ. 1, 30 లక్షలకు దక్కించుకున్నాడు. ఇందులో గ్రామ పటేల్ మెస్రం భీంరావు, ఉప సర్పంచ్ గేడం బేగుబాయి, వార్డు సభ్యులు కొట్నాక్ జలపత్‌రావు, కొడప యాదవ్‌రావు, కోవ దేవురావు పాల్గొన్నారు.

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: నేతకాని మహార్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌ను సంఘం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదిలాబాద్ పట్టణానికి వచ్చిన ఆయనను ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు భరత్ వాగ్మారే, ఉదయ్ కుమార్ జాడే, రాహుల్ దేవతడే, సూరజ్ కాంబ్లే, దేవిదాస్, మహేందర్, రవి, భగువాండ్లు పాల్గొన్నారు.

విగ్రహ నిర్మాణ పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న సభ్యులు

ఎదులాపురం: జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఎదుట నిర్మిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ పనులను జిల్లా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం సభ్యులు శనివారం పరిశీలించారు. విగ్రహ పనులు తుది దశకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. ప్రహరీ నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు వివరించారు. ఇందులో రమేశ్‌చందర్ గౌడ్, అంజనాగౌడ్, నారాయణగౌడ్, సుధాకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా భోజన్న

బోథ్: కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా సొనాల గ్రామానికి చెందిన జుంగల భోజన్నను నియమితులయ్యారు. శనివారం పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అంబకంటి అశోక్, ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్‌లు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కుమ్రం కోటేష్, జాదవ్ వసంత్‌రావ్, ఎస్టీ సెల్ నియోజకవర్గ చైర్మన్ గంగారాం, శివకాంత్, గణేష్ పాల్గొన్నారు.

పద్మశాలీలు సంఘటితంగా ఉండాలి



మాట్లాడుతున్న బేత రమేశ్

ఆదిలాబాద్‌రూరల్: పద్మశాలి కులస్తులందరూ సంఘటితంగా ఉండి, సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పద్మశాలి ఆఫిషియల్స్, ప్రొఫెషనల్స్ (పాపా) జిల్లా అధ్యక్షుడు బేత రమేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తాలూకా పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్తగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనా మచ్చ ప్రభాకర్‌రావు ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన జక్కుల సత్యనారాయణ, రుమాల రమేశ్, కుర్ర నరేశ్, మేంచు అశన్న, చిప్ప గంగన్న, అనుముల ఊషన్న, తుమ్మ రాజు, మోర కిష్టాన్నలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర కమిటీకి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నాయకులు బొమ్మకంటి రమేశ్, చిలుక విలాస్, రుమల సురేశ్, కట్కం మహేష్, భోగ శ్రీనివాస్ పాల్గొన్నారు.



బోథ్: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బాపురావు



ఇంద్రవెల్లి: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా రంజాన్

జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కుటుంబసభ్యులకు, బంధుమిత్రులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తమ ఇంటికి అతిథులను ఆహ్వానించి విందు భోజనం ఏర్పాటు చేశారు. చిన్నారులు సైతం ఒకరినికరూ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



బేల: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తలమడుగు: ఆలింగనం చేసుకుంటున్న నాయకులు



నార్నూర్: శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్



ఇచ్చోడ: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నేరడిగొండలో..



తాంసి: శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ



సిరికొండలో..

సీపీఆర్‌పై వైద్య సిబ్బందికి శిక్షణ

నార్నూర్: వయస్సుతో సంబంధం లేకుండా చాలా మంది గుండెపోటు బారిన పడుతున్నారని, వారికి సకాలంలో సీపీఆర్ చేస్తే బతికించుకునే అవకాశం ఉంటుంది. అందుకే సీపీఆర్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్ణయించింది. జిల్లాలో గత వారం రోజులుగా పీహెచ్‌సీల వారిగా వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్నారు. సీపీఆర్ జిల్లా శిక్షణ అధికారి మనోహర్ ఆధ్వర్యంలో వైద్యులు ప్రతాప్, సాగర్, కిరణ్, వంశీ, హరీశ్ ఇప్పటికే హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. ప్రతిరోజు పీహెచ్‌సీలను సందర్శించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు.



శిక్షణ ఇస్తున్న సీపీఆర్ జిల్లా నోడల్ అధికారి మనోహర్

ఘనంగా లెనిన్ జయంతి

ఆదిలాబాద్‌టౌన్: రష్యా విప్లవ నాయకుడు, కమ్యూనిస్టు, రాజకీయవేత్త, కామ్రేడ్ లెనిన్ 153వ జయంతిని పట్టణంలోని కుమురం భీం భవన్‌లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు జగన్‌సింగ్ మాట్లాడుతూ.. లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకులు సిడాం సాయికుమార్, కుమ్రం అశోక్, పెందూర్ శ్యాంసుందర్, ఉమ్రే నితిన్, హరీష్ పాల్గొన్నారు.

కార్మికవర్గ విముక్తి ప్రదాత లెనిన్

ఎదులాపురం: కార్మికవర్గ విముక్తి ప్రదాత లెనిన్ జయంతిని సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ మాట్లాడుతూ.. రాజరిక వ్యవస్థను కూల్చి, కార్మికవర్గాన్ని రాజ్యాధికారంలోకి తెచ్చి, ప్రపంచానికి ఒక కొత్తలోకాన్ని పరిచయం చేశాడని కొనియాడారు. ఆయన బాటలో పయనిస్తూ, ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, నాయకులు దోనిపెల్లి స్వామి, ఆశన్న, తానుష్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

బసవేశ్వర జయంతి



నినాదాలు చేస్తున్న నాయకులు

బేల: మండల కేంద్రంలోని బసవేశ్వర చౌరస్తా వద్ద లింగ బలిజ (వీర శైవ) సమాజం ఆధ్వర్యంలో బసవేశ్వర మహరాజ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి, పూజలు చేశారు. అనంతరం జెండాను ఉత్తంరావు ఆవిష్కరించారు. బసవేశ్వరుడికి జై అంటూ.. నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రశేఖర్, మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, తాక్రే గంభీర్, సతీశ్‌పవార్, తాక్రే మంగేష్, నిపుంగే సంజయ్, తేజ్‌రావు, బర్కాడే రాము, నవీన్, రాపెల్లి శివకుమార్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

తలమడుగు: మండలంలోని దేవాపూర్‌లో హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి జమ్మూ కశ్మీర్ ఉగ్రవాద దాడిలో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు, పెద్దలు, హిందూ ధర్మ జాగరణ సమితి సభ్యులు, తదిత రులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా గుంత



బేల: మండల కేంద్రం నుంచి గూడ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలుగా మారింది. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ ఈ గుంత కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

– సంబంధిత అధికారి: హరీష్, పంచాయతీ రాజ్ ఏఈ, బేల, ఫోన్: 91775 31469

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



ఇంద్రవెల్లి: నిరసన తెలుపుతున్న వీవోఏలు



ఇచ్చోడలో..

ఇంద్రవెల్లి: సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. శనివారం ఐదో రోజు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో వీవోఏల మండల సంఘం అధ్యక్షుడు షేక్ ఫెరోజ్, ఉపాధ్యక్షుడు కోట్నాక్ భారిక్‌రావ్, జుగ్నాక్ రాందాస్, రాజమణి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న సమ్మెలో మండల వీవోఏల కార్యదర్శి శైలేందర్‌రెడ్డి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. నాయకులు సుభాష్, మాధవ్, మారుతి, నీరజ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: తమ సమస్యలు పరిష్కరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. భీంపూర్ మండలంలో శనివారం వీవోఏలు నిరసన తెలిపారు. వీవోఏల మండల అధ్యక్షుడు అరుణ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నా.. సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో వీవోఏలు పుర్కు దాంజీ, కవిత, పుష్ప, రాజు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం చేయండి

బేల: ఆదివాసీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 26న నిర్వహించే బేల బంద్‌ను విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సిడాం నందకుమార్, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు పెందుర్ రాందాస్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలోని కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. 1/70చట్టానికి విరుద్ధంగా బురాన్‌పూర్ శివారులోని సర్వే నంబరు 29/ఏలో అక్రమ గుడిసెలు, ఇళ్లు, భవనాలను తొలగించాలన్నారు. మర్సుకోల రాంజీగోండ్, కుమురం సూరు జెండాలను తొలగించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. మశాల(కె) గ్రామ శివారులోని జంగుబాయి దేవస్థానము భూ సమస్యను పరిష్కారించాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు ఆడ శంకర్, ఉపాధ్యక్షుడు నైతం సీతరాం, ప్రధాన కార్యదర్శి కొరంగే జంగ్‌షా, కార్యదర్శి ఆడ సంతోశ్, మడావి లక్ష్మణ్, కొరంగే సోనేరావు, సలాం దేవ్‌రావు, చందర్‌షావు, కుషాల్‌రావు పాల్గొన్నారు.



బంద్‌కు పిలుపునిస్తున్న ఆదివాసీ నాయకులు

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌అర్బన్: పాలిటెక్నిక్‌లో ప్రవేశం పొందేందుకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కొత్తవార్ రాజేశ్వర్ అన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని వినాయక్ చౌక్ శ్రీసరస్వతి శిశు మందిర్‌లో ఉచిత శిక్షణ శిబిరాన్ని శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తరగతులు మే 15 వరకు కొనసాగుతాయని అసోసియేషన్ అధ్యక్షుడు డి.వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు బాశెట్టి సంజయ్, శివకుమార్, శిక్షణ శిబిరం ఇన్‌చార్జి పాల్దె ప్రసాద్, రాజేశ్వర్, శ్రీనివాస్, పండరి, చంద్రశేఖర్, మహేష్, అజయ్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాజేశ్వర్, సభ్యులు

సర్వీసు రోడ్డు నిర్మాణంపై సందిగ్ధత



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు



కమాన్ రోడ్డు గుండా నుంచే నిర్మించనున్న సర్వీస్ రోడ్డు

- గ్రామస్తుల మధ్య సముఖత, విముఖత
- కాలయాపన చేస్తున్న హైవే అధికారులు

గుడిహత్నూర్: జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రజల రాకపోకలకు ఇరువైపులా సర్వీసు రోడ్లతో పాటు అవసరమైన చోట క్రాసింగ్‌లు అండర్ వెహికల్ పాస్‌లు నిర్మించాలి. కానీ మండల కేంద్రంలో అలా చేయకపోవడంతో ఆర్టీసీ బస్సులు బస్టాండ్ వద్ద నేరుగా జాతీయ రహదారిపై మలుపు తిప్పుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో అధికారులు బస్టాండ్ వద్ద తాత్కాలిక ఏర్పాట్లు చేసి బస్టాండ్‌కు దూరంలోని డొంగర్‌గావ్ గల యూటర్న్ వద్ద బస్సులు, భారీ వాహనాలు మలుపు తిరిగేలా చర్యలు తీసుకున్నారు. ఇది కూడా తాత్కాలికం మాత్రమే. అయితే శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు ఆందోళనలు చేపట్టారు. అధికారులు గత కొన్ని సంవత్సరాలుగా పలుసార్లు సర్వేలు చేసి నివేదించారు. దీంతో ప్రభుత్వం సుమారు రూ.22 కోట్లు మంజూరు చేసింది. ఆయా పనులకు టెండర్లు వేయగా.. రూ. 19 కోట్లకు ఈపనులను కాంట్రాక్టర్లు దక్కించుకున్నారు. సదరు కాంట్రాక్టరు పనులు పొంది పనులు ప్రారంభించగానే గ్రామస్తుల నుంచి విముఖత, సముఖత వ్యక్తం అయింది. ఎన్‌హెచ్ హైవే వారు నిర్ణయించిన ప్లాన్ చేపట్టాలని, చేపట్టకూడదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

అసలు విషయం ఇది..

2009లో జాతీయ రహదారి 7ను విస్తరణ చేపట్టి జాతీయ రహదారి 44గా మార్చారు. ఇందులో భాగంగా 4 లైన్ల జాతీయ రహదారిని నిర్మించి, భూములు కోల్పోయిన వారికి పరిహారం అందించారు. అయితే కొన్ని కారణాల వల్ల ప్లాన్ ప్రకారం జరగాల్సిన పనులు జరగలేదు. మండల కేంద్రంలో సర్వీసు రోడ్డు కేవలం గ్రామస్తుల ఇళ్ల వరకే సరిపోయింది. దీంతో బస్సులు హైవే కింది నుంచి వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. ఈ తప్పిదం వల్ల హైవే దాటుతుండగా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. అయితే సర్వీసు రోడ్లు నిర్మించి బస్సులు అండర్ వెహికల్ పాస్ గుండా వెళ్లాలని ప్లాన్ చేశారు. దీంతో స్థానికులు నిర్మించాలని కొందరు, నిర్మించకూడదని కొందరు అధికారులకు విన్నవిస్తున్నారు. దీనికి కారణం సర్వీసు రోడ్డుపై అతి పురాతన శివాలయం, సమీపంలోనే మసీదు ఉంది. సర్వీసు రోడ్డు నిర్మిస్తే ఆలయ ఉత్సవ కార్యక్రమాలకు అంతరాయం కలుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో పాత రోడ్డుపై వంతెన లేకపోతే ప్రజలు ఇబ్బంది పడుతారని, జవహర్‌నగర్‌కు చెందిన వారంతా నిత్యావసర సరుకులు కొనుగోలుకు ఇదే పాత రోడ్డుపై రాకపోకలు చేయాల్సి ఉంటుంది. ప్రతీ శుక్రవారం నిర్వహించే వారసంతకు వచ్చే గిరిజనులు, ప్రజలకు సైతం ఇదే ప్రధాన రహదారి. శిథిలావస్థకు చేరిన వంతెన నిర్మిస్తున్నారని తెలిసి వీరంతా ఆనందం వ్యక్తం చేయగా.. సర్వీసు రోడ్డు నిర్మిస్తే ఇది వరకే ఆక్రమణకు గురైన ఎన్‌హెచ్7 రోడ్డు ఖాళీ చేయాల్సి ఉంటుందని వ్యాపారులు, స్థానికులు అభ్యంతరాలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో పాత హైవేను పునరుద్ధరించి సర్వీసు రోడ్డుగా మార్చాలని మండల వాసులు కోరుతున్నారు.

సర్వీస్ రోడ్డు నిర్మించాలి



మండల కేంద్రానికి కిలో మీటరు దూరం మధ్యలో పాత హైవే వంతెన మాకు వారధి. సంతకు వెళ్లాలన్నా.. మందులు కొనాలన్నా.. ఇదే రహదారి గుండా వెళ్లాలి. నిత్యావసరాల కోసం హైవే ఎక్కి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఇక్కడ సర్వీసు రోడ్డు నిర్మించి, వంతెన నిర్మిస్తే బాగుంటుంది. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

– తొడసం లక్ష్మణ్, జవహర్‌నగర్, గుడిహత్నూర్

'అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలి'

ఆదిలాబాద్‌టౌన్: సంఘం నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహారిస్తున్న తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ వెంటనే రాజీనామా చేయాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. సత్యనారాయణ రావు శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ. అధికారాలను దుర్వినియోగం చేస్తూ సంఘ సంక్షేమానికి విరుద్ధంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 23న సర్వసభ్య సమావేశం, ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారని, నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. వెంటనే సమావేశాన్ని రద్దు చేసి అందరికీ అనుకూలమైన తేదీని ప్రకటించాలన్నారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ రావు